215) పాడి

ప॥ దైవముతోడిదే తనతగులు । జీవుడిది యెఱిగితే చిక్కనీదు తగులు ॥

చ॥ కన్నుల జూచినంతనే కలుగును దగులు । మిన్నక మాటలాడితే మిగులా దగులు ।
పన్నుగా నవ్వితేను పాదుకొను దగులు । యెన్నైనా నూరకుండితే నేమీ లేదు దగులు ॥

చ॥ వీనులొగ్గి వినబోతే విశ్వమెల్లా దగులు । ఆనకసహవాసాన నంటుకొను దగులు ।
పూని లోకులపొందుల పొదిగొను తగులు । మోనాన నూరకుండితే మొగియదు తగులు ॥

****************************************************************************************************



****************************************************************************************************

చ॥ కరుణించి యేమిచ్చినా గట్టియవును దగులు । దొరతనాన మించితే తొడరును తగులు ।
ధరణి శ్రీవేంకటేశు దలచి యేకాంతాన- । నిరవై వూరకుండితే నెనయదు తగులు ॥